నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

సోమవారం 6 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 5, 2023
MEDAK
పేజీలు PAGES : 12




హుస్నాబాద్, సిద్దిపేట, నారాయణఖేడ్‌లో సభలు పూర్తి

# గులాబీ దూకుడు

## జోరుగా సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు

మధ్య పేజీల్లో..

- ఈనెల 9న గజ్వేల్‌లో భారీ బహిరంగ సభ
- 15 నుంచి రెండో విడత సభల షెడ్యూల్ విడుదల
- బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ఉమ్మడి జిల్లాను చుట్టేస్తున్న మంత్రి హరీశ్‌రావు
- ఎప్పటికప్పుడు పార్టీ నేతలకు దిశానిర్దేశం
- ముమ్మరంగా సాగుతున్న అభ్యర్థుల ఇంటింటి ప్రచారం
- కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధి
- ఇంటింటికీ సంక్షేమ పథకాలతో ప్రజల్లో ఆదరణ
- బీఆర్ఎస్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు
- గులాబీ దండులో రెట్టించిన ఉత్సాహం
- పత్తాలేని ప్రతిపక్షాలు.. క్యాడర్‌లో అయోమయం

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) జోరు మీదున్నది. అన్ని పార్టీలకన్నా ముందే అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూసుకుపోతున్నది. ఉమ్మడి మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రజా ఆశ్వీరాద సభలు' గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. భారీగా జనం తరలివచ్చి సీఎం కేసీఆర్ ప్రసంగాలను ఓపిగ్గా విన్నారు. సీఎం మాటలు, బీఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని గ్రామాల్లో ప్రజలు చర్చకు పెడుతున్నారు. గతనెల 15న హుస్నాబాద్‌లో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఇప్పటికే హుస్నాబాద్, సిద్దిపేట, నారాయణఖేడ్‌లో సభలు ముగిశాయి. ఈనెల 15న మెదక్‌లో, 16న నర్సాపూర్‌లో, 18న జనగామ (చేర్యాల)లో, 23న జహీరాబాద్, పటాన్‌చెరులో, 26న దుబ్బాకలో, 27న అందోల్, సంగారెడ్డిలో, 28న గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ సభల్లో పాల్గొంటున్నారు. సీఎం సభలు ఉమ్మడి మెదక్ జిల్లా మొత్తం కవర్ కానున్నాయి. సీఎం సభలు తమకు అనుకూలంగా మారనున్నదని బీఆర్ఎస్ అభ్యర్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ అభ్యర్థులు ఉత్సాహంగా ప్రచారం చేస్తుండడంతో క్యాడర్‌లో జోష్ నెలకొంది. మా మద్దతు బీఆర్ఎస్ పార్టీకే..మా ఓటు సీఎం కేసీఆర్‌కే వేస్తాం... మంత్రి హరీశ్‌రావుకే మా మద్దతు అంటూ గ్రామాలు, పట్టణాల్లో అన్ని వర్గాల ప్రజలు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. అన్ని నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని క్లీన్‌స్వీప్ చేసి సీఎం కేసీఆర్‌కు కానుక ఇచ్చేలా మంత్రి హరీశ్‌రావు పనిచేస్తున్నారు. ఇప్పటికీ అన్ని స్థానాలకు అభ్యర్థులు దొరకని విచిత్ర పరిస్థితులను కాంగ్రెస్, బీజేపీ ఎదుర్కొంటుండగా..ఆ పార్టీల క్యాడర్‌లో అయోమయం నెలకొన్నది. – సిద్దిపేట, నవంబర్ 5(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# బీఆర్ఎస్ పాలనలోనే గిరిజనుల అభివృద్ధి



నర్సాపూర్ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్

- సునీతారెడ్డికి గిరిజనులు మద్దతుగా నిలవాలి
- కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం
- కేసీఆర్‌ను గెలిపిస్తేనే న్యాయం జరుగుతుంది
- బంజారాహిల్స్‌లో బంజారా భవన్
- అధికారికంగా సేవాలాల్ మహరాజ్ జయంతి
- పోడుభూములకు పట్టాలు అందజేశాం
- కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి
- నర్సాపూర్‌లో రాష్ట్ర గిరిజన అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గిరిజన తండాలు అభివృద్ధికి నోచుకున్నాయని, గిరిజనులకు తగిన న్యాయం జరిగిందని రాష్ట్ర గిరిజన అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి బంజారా, గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతో సీఎం కేసీఆర్ ఆశీస్సులతో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఎన్నికల బరిలో నిల్చున్నట్లు తెలిపారు. ఆమెను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంపీని చేస్తానని హామీ ఇచ్చారన్నారు. కారు గుర్తుకు ఓటేసి సీఎం కేసీఆర్‌ను మళ్లీ గెలిపిస్తేనే మనకు న్యాయం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. – నర్సాపూర్, నవంబర్ 5

మధ్య పేజీల్లో..



కొనాయిపల్లి (పీటీ)లో మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ చైర్మన్లు ఎలక్షన్‌రెడ్డి, భూపతిరెడ్డి, హాజరైన ప్రజలు

# గజ్వేల్‌లో భారీ మెజార్టీ ఖాయం

- భారీ మెజార్టీతో కేసీఆర్‌ను గెలిపించాలి
- ఓటువేసే ముందు ప్రజలు ఆలోచించాలి
- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి,
- మాజీ చైర్మన్లు ఎలక్షన్‌రెడ్డి, భూపతిరెడ్డి
- పలు గ్రామాల్లో భారీ ర్యాలీ, ఇంటింటా ప్రచారం

8




ఆర్‌వో కార్యాలయంలో మానిటరింగ్ విధానాన్ని పరిశీలిస్తున్న సంజయ్ కుమార్

# వ్యయ వివరాలు నమోదుచేయాలి

## ప్రతి అభ్యర్థి కొత్త బ్యాంకుఖాతా తెరవాలి

- జిల్లా వ్యయ పరిశీలకుడు సంజయ్‌కుమార్
- మెదక్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పరిశీలన

8

సంక్షేమ ఫలాలు అందని ఇల్లు లేదు..

- ఇన్ని రోజులు మంచి చెడులు చూడని మైనంపల్లి
- ఎన్నికలప్పుడే మెదక్ ప్రజలు గుర్తొచ్చారా?
- కాంగ్రెస్ రైతు భరోసా పేరుతో మోసం చేస్తున్నది..
- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

# కాంగ్రెస్‌కు ఓటేస్తే అధోగతి

కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణ అధోగతి పాలవుతుందని, బీఆర్ఎస్‌కు ఓటేస్తే కేసీఆర్ తెలంగాణను నంబర్‌వన్ స్థానంలో నిలుపుతారని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హవేళీఘనపూర్ మండలంలోని తొగిట, మద్దుల్‌వాయి, ముత్తాయికోట, కూచన్‌పల్లి, ముత్తాయిపల్లి, ఫరీద్‌పూర్, వాడి, రాజ్‌పేట్, కొత్తపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. – మెదక్ అర్బన్, నవంబర్ 5



హవేళీఘనపూర్ మండలంలోని కూచన్‌పల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న పద్మాదేవేందర్‌రెడ్డి

8